NE click
ePaper
www.shanmukhavelugu.com



RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక



Good for Health
Best for Readers



PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 182
శుక్రవారం 10 జూలై 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.


## ఆపన్నహస్తం వేళ.. 'పాస్‌పోర్ట్‌ల రంగు'ను భారత్ చూడదు - మోదీ




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 09)

ఇంటర్నెట్ డెస్క్: విదేశాలకు ఆపన్నహస్తం అందించేటప్పుడు ఆ పాస్‌పోర్ట్‌ల రంగును భారత్ చూడదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అందుకే భారత్‌పై ప్రపంచ దేశాలు అపార విశ్వాసాన్ని ఉంచుతున్నాయని అన్నారు. ఇటీవల భూకంపంతో కకావికలమైన వెనెజువెలాలో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ అమిస్తాద్'ను మోదీ ప్రస్తావించారు. ఆస్ట్రేలియాలో 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన.. ప్రపంచంలో వేగవంతమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ ముందుకెళ్తోందన్నారు. రెండో అతిపెద్ద 5జీ మార్కెట్‌గా భారత్ మారిందని, మేడిన్ ఇండియాలో భాగంగా 6జీ దిశగా పయనిస్తోందన్నారు. చిప్‌ల నుంచి షిప్పుల వరకు.. తయారీ రంగాన్ని సరికొత్త రీతిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు.

"మెల్‌బోర్న్ పర్యటనతో నా కల నెరవేరింది. ఇక్కడ అద్భుతమైన ఆతిథ్యం లభించింది. 12 ఏళ్లలో మూడుసార్లు ఆస్ట్రేలియాలో పర్యటించానంటే ఇరు దేశాల మధ్య సంబంధాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతోంది. ఇందులో ప్రవాస భారతీయులది కీలక పాత్ర. మెల్‌బోర్న్‌ను మినీ ఇండియాగా పిలుస్తారు.

ఈ ప్రాంతం భారతీయ సంస్కృతితో నిండి ఉంది. పాలు ఆస్ట్రేలియావైనా చాయ్‌లో మాత్రం భారతీయత ఇమిడి ఉంటుంది. పప్పు, కూరగాయలు ఆస్ట్రేలియావైనా భారత మసాలాలతోనే వంట. 'గ్రోమోర్, అచీవ్ మోర్' నినాదంతో ముందుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు.

మోదీ పర్యటనకు ముందే.. న్యూజిలాండ్ ప్రధాని కీలక ప్రకటన ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్ర శిబిరాలను నామరూపాల్లేకుండా చేశామని, ఆ ప్రతిధ్వని ప్రపంచం మొత్తం వినిపించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో ▶ 2లో

## 29 గ్రామాల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీ... అమరావతి రైతు జేఏసీ కీలక నిర్ణయం

ప్రభుత్వం, సీఆర్డీఏ అధికారులకు తగిన సూచనలు ఇచ్చేందుకు రైతు జేఏసీ కీలక నిర్ణయం

కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం విడివిడిగా అధికారుల చుట్టూ తిరుగుతున్నారన్న జేఏసీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 09)

రాజధాని అమరావతి అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం, సీఆర్డీఏ అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు అమరావతి 'రైతు జేఏసీ' ఒక కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతి పరిధిలోని మొత్తం 29 గ్రామాల ప్రతినిధులతో ఒక ప్రత్యేక అభివృద్ధి కమిటీని ▶ 2లో

## గ్రామీణ వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారు

బనగానపల్లెలో గ్రామసభ నిర్వహించిన జనార్ధన్ రెడ్డి

వైసీపీ హయాంలో బలగానపల్లెలో అభివృద్ధి శూన్యమని విమర్శ

బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని వైసీపీ నిలిపేసిందని మండిపాటు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 09)

బనగానపల్లెలో నిర్వహించిన గ్రామసభలో రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బ్రహ్మంగారు నడయాడిన పవిత్రమైన బనగానపల్లెలో గత ఐదేళ్ల వైసీపీ హయాంలో అభివృద్ధి శూన్యమని, కేవలం అరాచక పాలనే సాగిందని మండిపడ్డారు. వైసీపీ పాలనలో జగన్ గ్రామీణ ▶ 2లో



# బనగానపల్లెలో 'మీ భూమి-మీ హక్కు'

- భూ వివాద రహిత ఏపీనే లక్ష్యం.. గత పాలకుల పాపాలకు ప్రక్షాళన: సీఎం చంద్రబాబు
- వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని వెల్లడి
- భూవివాద రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం
- రాయలసీమలో భారీ పరిశ్రమలు, హార్టికల్చర్ హబ్‌తో అభివృద్ధికి బాటలు
- వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు 'జలధార' కార్యక్రమం ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 09)

రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపి, ఆంధ్రప్రదేశ్‌ను భూవివాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలకుల అరాచకాలు, పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయని, వారి నల్ల చట్టాలను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నామని ఆయన అన్నారు. నేడు నంద్యాల జిల్లా బనగానపల్లెలో నిర్వహించిన 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లను పంపిణీ చేసి ప్రజావేదిక సభలో ప్రసంగించారు.

గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక నల్ల చట్టమని, ప్రజల ఆస్తులను కాజేసేందుకు, వారిలో భయాందోళనలు సృష్టించేందుకే దానిని తెచ్చారని చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చామని గుర్తుచేశారు. "గత పాలకులు తమకు నచ్చని వారిని భయపెట్టేందుకు వారి భూములను 22ఏ జాబితాలో పెట్టేశారు. వివాదాలు సృష్టించి భూములు లాక్కోవాలని చూశారు. భూమి పత్రాలపై, చివరికి సర్వే రాళ్లపై కూడా వారి ఫొటోలు వేసుకున్నారు. ▶ 2లో




## మచిలీపట్నం అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: కొల్లు రవీంద్ర

క్యాంప్ బెల్ గ్రామంలో హెడ్ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన కొల్లు రవీంద్ర

బందరు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి తాగునీరు ఇచ్చేందుకు రూ. 200 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు వెల్లడి

బందరు పోర్టు పనులను వేగవంతం చేస్తామన్న మంత్రి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 09)

మచిలీపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బందరు మండలం కానూరు శివారు చిన్న క్యాంప్ బెల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన హెడ్ వాటర్ ట్యాంక్‌ను ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసీపీ అరాచక పాలన వల్ల ▶ 2లో

## ధాన్యం కొనుగోలులో రికార్డు సృష్టించాం

రైతులు, రైస్ మిల్లర్లతో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో సెమినార్

రెండో ఏడాది 74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్న మనోహర్

95 శాతం చెల్లింపులను 24 గంటల్లో పూర్తి చేశామన్న మంత్రి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 09)

కూటమి ప్రభుత్వంలో రెండేళ్ల ధాన్యం సేకరణ విజయవంతంగా పూర్తి కావడంతో విజయవాడలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతులు, రైస్ మిల్లర్లతో ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మార్గదర్శకత్వంలో ధాన్యం కొనుగోలులో వినూత్న సంస్కరణలు తెచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ▶ 2లో



## భారత్‌తో వాణిజ్య ఒప్పందం.. న్యూజిలాండ్ వ్యాపారాలకు భారీ ఊతం: లక్సన్

భారత్ ఎఫ్‌టీఏపై లక్సన్ కీలక వ్యాఖ్యలు

తమ 57 శాతం ఎగుమతులకు భారత్‌లో సుంకం ఉందని వెల్లడి

తమ వ్యాపారాలకు కొత్త అవకాశాలు వస్తాయన్న లక్సన్

మోదీ పర్యటనకు ముందే ప్రకటన

40 ఏళ్ల తర్వాత భారత్ ప్రధాని న్యూజిలాండ్‌లో పర్యటన

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 09)

భారత్‌తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) న్యూజిలాండ్ వ్యాపారాలకు భారీ అవకాశాలు తీసుకురానుందని ఆ దేశ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్ తెలిపారు. ఒప్పందం అమల్లోకి వచ్చిన తొలి రోజునే న్యూజిలాండ్ ఎగుమతుల్లో 57 శాతం వస్తువులు సుంకం లేకుండా భారత్‌లోకి ప్రవేశిస్తాయని వెల్లడించారు. ఈ మేరకు లక్సన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ "భారత్‌తో వాణిజ్య ఒప్పందం న్యూజిలాండ్ వ్యాపారాలకు కొత్త దారులు తెరుస్తుంది" అని పేర్కొన్నారు. భారత్ వేగంగా విస్తరిస్తున్న వినియోగదారుల మార్కెట్‌గా మారుతోందని తెలిపారు. ఈ ఎఫ్‌టీఏ తమ దేశ ఆర్థిక ప్రయోజనాలకు కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై రేపు, ఎల్లుండి న్యూజిలాండ్‌లో పర్యటించనున్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. దాదాపు 40 ఏళ్ల తర్వాత భారత ప్రధాని న్యూజిలాండ్‌కు అధికారిక పర్యటన నిమిత్తం వెళ్లడం ఇదే మొదటిసారి. ఈ పర్యటనతో రెండు దేశాల మధ్య ఆర్థిక, ▶ 2లో

## కొరియన్ పెట్టుబడులకు ఏపీ స్వాగతం: మంత్రి లోకేశ్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 09)

దక్షిణకొరియా రాజకీయ వ్యవహారాలు, విదేశాంగశాఖ ఉపమంత్రి యుయ్-హే సిసిలియా చుంగ్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ సియోల్ లో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేస్తున్న 3ఎ (స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్) విధానం కొరియా పెట్టుబడిదారులకు రక్షణ కవచంలా నిలుస్తుందని లోకేష్ తెలిపారు. భారత్‌లో ఆంధ్రప్రదేశ్ ను అత్యంత స్థిరమైన, నమ్మకమైన కేంద్రంగా చేసుకునేలా పరిశ్రమదారులను ప్రోత్సహించాలని కోరారు. ఏపీలో అందించే పన్నురాయితీలు, తక్కువధరకే భూమి, సబ్సిడీలు పరిశ్రమదారులకు మద్దతుగా నిలుస్తాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ▶ మిగతా 2లో

# సంఘ విద్రోహ శక్తులను ప్రోత్సహించవద్దు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 09)

గత పాలకులు చేసిన పాపాలు ప్రజల పాలిట శాపాలుగా మారాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో పర్యటించిన సీఎం.. రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసినట్టు తెలిపారు. "ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం ఉండాలి. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నాది. తిరుపతి జిల్లా శెట్టిపల్లిలో, గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో 70 ఏళ్ల నాటి సమస్యలు పరిష్కరించాం. భూముల వివరాలన్నీ మీ సమక్షంలోనే పొందుపరుస్తున్నాం. దళారీ వ్యవస్థకు చోటు లేకుండా గ్రామసభల్లోనే పుస్తకాలిస్తున్నాం. ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా చేయాలన్నదే మా లక్ష్యం. 6,887 గ్రామాల్లో సర్వే చేశాం.. 29,04,000 పాస్ పుస్తకాలిచ్చాం. క్యూఆర్ కోడ్‌లో రికార్డులన్నీ స్పష్టంగా ఉంటాయి. డోన్‌లో ఎన్నో ఏళ్లుగా వక్ఫ్‌భూములు సాగు చేసుకుంటున్న 784 మంది రైతుల సమస్య పరిష్కరించాం.

**పురాణాలను రావణ్ దూషించాడు..** రౌడీలు, సంఘ విద్రోహ శక్తులను ఎవరూ ప్రోత్సహించవద్దు. కుల, మతాలను విభజించడానికి వీల్లేదు. రావణ్ అనే వ్యక్తి.. పురాణాలను దూషించాడు. రాముడు, సీతపై నీచంగా మాట్లాడాడు. తీవ్రవాదాన్ని, పాకిస్థాన్‌ను ▶ 2లో

మొదటి పేజీ తరువాయి

# బనగానపల్లెలో 'మీ భూమి-మీ హక్కు'

ఆ ఫొటోల పిచ్చిని రద్దు చేసి, ఇప్పుడు రాష్ట్ర రాజముద్రతో, పటిష్ఠమైన భద్రతా ఫీచర్లతో కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు అందిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. ఈ పంపిణీని ఒక పవిత్ర ఉద్యమంగా చేపడుతున్నామని, 2027 మార్చి నాటికి రాష్ట్రంలోని 9,833 గ్రామాల్లో 72,70,605 పాస్‌బుక్‌లు పంపిణీ చేస్తామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. తిరుపతి, గుంటూరు, చిత్తూరు జిల్లాల్లో ఏళ్లుగా నలుగుతున్న భూ వివాదాలను పరిష్కరించామని తెలిపారు. డోన్ నియోజకవర్గంలో 2,074 ఎకరాల వక్ఫ్ భూములను 22ఏ జాబితా నుంచి తొలగించి రైతులకు న్యాయం చేశామని చెప్పారు. ఆటో మ్యూటేషన్ ద్వారా వారసత్వ ఆస్తులను సులభంగా బదిలీ చేసే ప్రక్రియను అమలు చేస్తున్నామన్నారు. రాయలసీమ ముఖచిత్రాన్ని మారుస్తున్నామని, ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. కడప స్టీల్ ప్లాంట్, హీరో మోటార్స్, ఆమ్కా డిఫెన్స్ ఫైటర్ జెట్ ప్లాంట్ (స్టెల్త్ యుద్ధ విమానం) వంటి భారీ పరిశ్రమలు వస్తున్నాయని, ఇక్కడ తయారైన ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌లు దేశమంతా తిరుగుతాయని అన్నారు. రూ.40 వేల కోట్ల ప్రభుత్వ, రూ.60 వేల కోట్ల ప్రైవేట్ పెట్టుబడులతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో 22 శాతం వర్షపాతం తక్కువగా నమోదైందని, ఈ నేపథ్యంలో నీటి భద్రత కోసం 'జలధార' కార్యక్రమాన్ని ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవడం ద్వారానే నీటి భద్రత సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. ఈ దిశగా 18 కిలోమీటర్ల ఫీడర్ ఛానల్, చెక్‌డ్యామ్‌లు నిర్మించిన నంద్యాల జిల్లా యంత్రాంగాన్ని ఆయన అభినందించారు.

# ఆపన్నహస్తం వేళ.. 'పాస్‌పోర్ట్‌ల రంగు'ను భారత్ చూడదు - మోదీ

ఎంతో పురోగతి సాధిస్తోన్న భారత్.. సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటుకు సిద్ధమవుతోందన్నారు. ఒక లక్ష్యం పూర్తయితే మరో సంకల్పం తీసుకొని ముందుకెళ్తామని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుందన్నారు. ఇదిలాఉంటే, మార్వెల్ స్టేడియంలో నిర్వహించిన 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో దాదాపు 30వేల మంది ప్రవాస భారతీయులు పాల్గొని 'మోదీ నినాదాల'తో హోరెత్తించారు.

# 29 గ్రామాల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీ... అమరావతి రైతు జేఏసీ కీలక నిర్ణయం

త్వరలోనే ఏర్పాటు చేయాలని జేఏసీ నేతలు తీర్మానించారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం విడివిడిగా సీఆర్డీఏ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని, దీనివల్ల అసలైన రైతుల ఉమ్మడి సమస్యలు పక్కదారి పడుతున్నాయని జేఏసీ అభిప్రాయపడింది. అందుకే అందరి తరఫున మాట్లాడేలా ఒక అధికారిక కమిటీని తేవాలని నిర్ణయించింది. రాజధాని నిర్మాణం కోసం తాము ఎప్పుడో భూములు ఇచ్చినప్పటికీ... క్షేత్రస్థాయిలో రైతులకు సంబంధించిన అనేక సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పాటయ్యే అభివృద్ధి కమిటీ ద్వారా ఈ సమస్యలన్నింటినీ నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంత అభివృద్ధి అనేది కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా 29 గ్రామాల్లోనూ సమానంగా విస్తరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

"గతంలోనూ జేఏసీలు ఏర్పాటు చేశారు కానీ, వాటిలో సరైన కమిటీ వివరాలు లేవు. ఇప్పుడు ఎవరికి వారే తామే నాయకులమనే తీరుగా వ్యవహరిస్తున్నారు. అలా కాకుండా, కొత్త కమిటీలో ప్రతి గ్రామం నుంచి అన్ని కులాల వారికి సమాన ప్రాధాన్యత ఇస్తాం" అని రైతు జేఏసీ నేతలు వెల్లడించారు.

# గ్రామీణ వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారు

వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు.

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని వైసీపీ నిలిపివేసిందని, తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక 70 శాతం పనులు పూర్తి చేశామన్నారు. అలాగే 41 కిలోమీటర్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను కూడా పూర్తి చేశామని వెల్లడించారు. ఐదేళ్లలో రాయలసీమ కోసం వైసీపీ ఏం చేసింది? తామేం చేశామో ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు తాము సిద్ధమని... దమ్ముంటే చర్చకు రావాలంటూ మంత్రి సవాల్ విసిరారు.

# మచిలీపట్నం అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: కొల్లు రవీంద్ర

రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, ప్రతిపక్షాల పసలేని విమర్శలను తాము పట్టించుకోబోమని మండిపడ్డారు. బందరు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్ కింద రూ. 200 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే, ఈ ప్రాంత రూపురేఖలను మార్చే ప్రతిష్ఠాత్మక 'బందరు పోర్టు' పనులను మరింత వేగవంతం చేసి, వచ్చే ఏడాది ఆరంభంలోనే ప్రారంభిస్తామని మంత్రి ప్రకటించారు. దీని ద్వారా మచిలీపట్నం పారిశ్రామికంగా ఎదిగి, స్థానిక యువతకు పెద్దపీట వేస్తూ ఉపాధి అవకాశాలు లభిస్తాయని కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు.

# ధాన్యం కొనుగోలులో రికార్డు సృష్టించాం

42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలో ఏకంగా 74 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించి రికార్డు సృష్టించిందన్నారు. రూ. 31 వేల కోట్ల విలువైన ధాన్యానికి సంబంధించి, 11.53 లక్షల మంది రైతులకు 95 శాతం చెల్లింపులను 24 గంటల్లోనే పూర్తి చేశామని తెలిపారు.

ఏపీ తెచ్చిన '10 శాతం బ్రోకెన్ రైస్' విధానాన్ని కేంద్రం కూడా గుర్తించి దేశవ్యాప్తంగా అమలు చేయనుందని చెప్పారు. క్యూఆర్ కోడ్, వాట్సాప్ బుకింగ్, మాయిశ్చర్ మీటర్ల ద్వారా కొనుగోళ్లలో పారదర్శకత పెంచామని, రానున్న సీజన్‌లో ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేలా రైతులను సన్నద్ధం చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

# భారత్‌తో వాణిజ్య ఒప్పందం.. న్యూజిలాండ్ వ్యాపారాలకు భారీ ఊతం: లక్సన్

వాణిజ్య, వ్యాపార సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని మోదీ తెలిపారు. 2025 మార్చిలో భారత్‌కు వచ్చిన లక్సన్ పర్యటన తర్వాత ద్వైపాక్షిక సంబంధాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 27న భారత్, న్యూజిలాండ్ మధ్య కీలక ఎఫ్‌టీఏపై తుది నిర్ణయం తీసుకున్నారు. దీన్ని "తరతరాలకు ఉపయోగపడే అవకాశం"గా లక్సన్ అభివర్ణించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ ఎదుగుతున్న వేళ ఆ ప్రయాణంలో భాగస్వామ్యం కావడానికి ఈ ఒప్పందం న్యూజిలాండ్‌కు తోడ్పడుతుందని ఆయన అన్నారు. అటు, భారత్-న్యూజిలాండ్ సంబంధాల్లో ప్రవాస భారతీయుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని మోదీ గుర్తుచేశారు. న్యూజిలాండ్‌లో వివిధ రంగాల్లో రాణిస్తున్న భారతీయులను కలవాలని తాను ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

# కొరియన్ పెట్టుబడులకు ఏపీ స్వాగతం: మంత్రి లోకేశ్

పెరుగుతున్న భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో తూర్పుతీరంలో సురక్షితమైన, నమ్మకమైన, స్నేహపూర్వక ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందన్నారు. దీనివల్ల ప్రపంచ సప్లయ్ చైన్ నష్టాలను కూడా తగ్గించడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. కేవలం భారీ పరిశ్రమలేకాకుండా గ్రీన్ ఎనర్జీ, వినియోగ వస్తువులు, మోడరన్ రిటైల్, టూరిజం, అడ్వాన్స్‌డ్ ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కొరియన్ పెట్టుబడులకు ఏపీ స్వాగతం పలుకుతోందన్నారు.

# సంఘ విద్రోహ శక్తులను ప్రోత్సహించవద్దు

సమర్థించాడు. ఇలాంటి వాళ్లకు గొడ్డలిపార్టీ ఆర్థికసాయం చేసింది. రాష్ట్రంలో వింత ప్రవర్తన కలిగిన కొందరు వ్యక్తులున్నారు. ఆస్తి కోసం తల్లిని హింసిస్తున్నారు. ఓట్ల కోసం చనిపోయిన తండ్రికి పూజలు చేస్తున్నారు. తల్లిని గౌరవించలేని వ్యక్తి మనకు అవసరమా?తల్లులంటే గౌరవం ఉండాలనే.. తల్లికి వందనం తీసుకొచ్చా. గొడ్డలి పార్టీ.. విసుగు, విరామం లేకుండా కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది. కులం, మతం, ప్రాంతాల వారీగా ముక్కలు చేసే కుట్రకు పాల్పడుతోంది. రాయలసీమలో ముఠాలు లేకుండా చేసింది తెదేపానే. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణగా ఉండాలి. ఆడబిడ్డలు స్వేచ్ఛగా తిరగాలి. మత విద్వేషాలు రెచ్చగొట్టడం, మనోభావాలు దెబ్బతీయడం మంచిదికాదు. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరిరోజు అని మళ్లీ హెచ్చరిస్తున్నా" అని చంద్రబాబు అన్నారు.

# ఎంఈఓ బి వి రెడ్డికి అభినందనలు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 9)

పొదిలి మండల విద్యాశాఖ కార్యాలయం నందు గురువారం మండల విద్యాశాఖాధికారి పొదిలి 1 గా బాదం వెంకటేశ్వరరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డిప్యూటీ డిఈఓ మావిళ్ళపల్లి శ్రీనివాసులు, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ రాజాల కొండారెడ్డి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కరిమున్ బి, ఎంఈఓ 2 నాగలక్ష్మి, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్ లు ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏడీగా బాధ్యతలు స్వీకరించిన రమేష్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 9)

సమాచార పౌర సంబంధాల శాఖ వైఎస్ఆర్ కడప జిల్లా సహాయ సంచాలకులు (ఏ.డి)గా ఏ రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఒంగోలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో డిపిఆర్వోగా భాధ్యతలు నిర్వహించిన ఆయన పదోన్నతి పొంది అదే శాఖలో కడప ఏడిగా అధికార బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఎడి రమేష్ మాట్లాడుతూ పదోన్నతి పై ఈ జిల్లాలో ఏడీగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యాలయంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సేవలో భాగస్వామ్యులే అని, ప్రభుత్వ ఆదేశాలు, ఆశయాలకు అనుగుణంగా, కార్యాలయ నియమ నిబంధనలకు గౌరవిస్తూ అందరూ కలిసికట్టుగా స్నేహపూర్వక వాతావరణంలో కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా డీఇఇ శ్రీనివాసరావు, పిఆర్వో రవికుమార్, ఏవీఎస్ నాగయ్య, సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా, తదితరులు నూతన ఏడికి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్లు సదాశివయ్య, కృపాకర్, ఫోటోగ్రాఫర్ సొహైల్, టైపిస్టులు శ్రీవాణి, వర్ధిని, రికార్డ్ అసిస్టెంట్ లక్ష్మీపతి, అజ్మతుల్లా, టీఏ హరిబాబు, వీరారెడ్డి, విజయ కుమారి, షాహీనా బేగం, ముంతాజ్ బేగం, సునీత, సుభాషిణి, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పై వాహనాలు పెడితే చర్యలు తప్పవు

## సిండికేట్ బ్యాంక్ ప్రాంతంలో ట్రాఫిక్‌ను పర్యవేక్షించిన అర్బన్ సీఐ రామకృష్ణ

## అక్రమ పార్కింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



(షణ్ముఖ వెలుగు, బద్వేలు, జులై 9)

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధవటం రోడ్డులో తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్యపై బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ తక్షణమే స్పందించారు. ఈ మార్గంలో సిండికేట్ బ్యాంక్, ఎల్ఐసి ఆఫీస్, పాఠశాల, టింబర్ డిపో, పలు గోడౌన్లు, షాపులు ఉండటం వల్ల నిత్యం ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటోంది. కొందరు వాహనదారులు తమ వాహనాలను ఇష్టానుసారంగా రోడ్లపైనే నిలపడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్ లేదా ఫైర్ ఇంజన్ వెళ్లడానికి కూడా వీల్లేని పరిస్థితి నెలకొనడంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై ఆ ప్రాంతానికి చెందిన స్థానికులు షేక్ రియాజ్, మహమ్మద్ రఫీ, అఫ్రిద్, ఫయాజ్, సుహెబ్, నిషార్ తదితరులు బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణను స్వయంగా కలిసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వారి ఫిర్యాదుపై వెంటనే స్పందించిన సీఐ రామకృష్ణ తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రోడ్డుపైనే ద్విచక్ర వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వాహనదారులకు, స్థానిక షాపుల యజమానులకు ఆయన పలు సూచనలు చేశారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగేలా ఇక పై రోడ్డు పై వాహనాలు పార్కింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన గట్టిగా హెచ్చరించారు. నో పార్కింగ్ బోర్డులు అక్కడ త్వరలో ఏర్పాటు చేసి రోడ్ల పైన వాహనాలు నిలపకుండా ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించే విధంగా కృషి చేస్తామని సిఐ రామకృష్ణ స్థానిక ప్రజలకు తెలియజేశారు. సిండికేట్ బ్యాంక్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యపై తక్షణమే సిఐ స్పందించి సంఘటన స్థలాన్ని చేరుకోవడంతో పలువురు స్థానిక ప్రజలు సీఐకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మాగుంట విజ్ఞప్తి మేరకు 5 రోడ్లు

## నాలుగు బ్రిడ్జీలు మంజూరు చేసిన కేంద్రం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, రైతుల సంక్షేమశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఒంగోలు పార్లమెంటు పరిధిలో రూ.30.506 కోట్లు వ్యయంతో 5 రోడ్లు, 4 బ్రిడ్జీలు నిర్మించుటకు ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన4 2026-27 క్రింద ఆమోదించారు. ముండ్లమూరు మండలంలో దర్శి-అద్దంకి రోడ్డు నుండి పులిపాడు తాండా వరకు (రూ.204 లక్షలు), పామూరు మండలంలో కేపి రోడ్డు నుండి కంభాలదిన్నె వరకు వయా రేణిమడుగు (రూ.619 లక్షలు), పామూరు మండలంలో రేణిమడుగు నుండి అక్కంపేట వరకు (రూ.166 లక్షలు), పామూరు మండలంలో రఘునాథపురం నుండి బోదవాడ వరకు వయా రాజాసాహేబ్(రూ.425 లక్షలు), యర్రగొండపాలెం మండలంలో వై పాలెం-కొలుకుల రోడ్డు నుండి వీరాయపాలెం వరకు (రూ.75 లక్షలు) మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా పామూరు మండలంలో నేరెళ్ళ వాగు పై హైలెవెల్ బ్రిడ్జీ కి.మీ.11/2 టు 11/4 వద్ద (రూ.520 లక్షలు), పామూరు మండలంలో నేరెళ్ళ వాగు పై హైలెవెల్ బ్రిడ్జీ కి.మీ.0/8 టు 1/0 వద్ద (రూ.575 లక్షలు), పామూరు మండలంలో లోకల్ వాగు పై హైలెవెల్ బ్రిడ్జీ కి.మీ. 1/4 టు 1/6 వద్ద(రూ.189.10 లక్షలు), పామూరు మడలంలో లోకల్ వాగు పై హైలెవెల్ బ్రిడ్జీ కి.మీ.2/8 టు 3/0 వద్ద (రూ.276.50 లక్షలు) మంజూరయ్యాయని ఎంపి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రోడ్లు, బ్రిడ్జీలు గ్రామీణ మౌలికసదుపాయాలను బలోపేతం చేయడంతో పాటు సామాజిక, ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడంలో కూడా కీల పాత్ర పోషిస్తాయని తెలియజేస్తూ ఈ పనులు ఎక్కువ కాలం ఉండేదానికి నాణ్యతతో నిర్మించే విధంగా చూడవలసినదిగా కేంద్ర మంత్రి మాగుంట శ్రీనివాసులురెడ్డి కి లేఖ ద్వారా తెలియజేశారు. పనులు ఆమోదించినందుకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు	తెలుగు దినపత్రిక
10.07.26 శుక్రవారం

# రెండు రోజుల్లో పిజిఆర్ఎస్ ఫిర్యాదుకు పరిష్కారం

**జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీఓ కోర్టులో తల్లికి న్యాయం**
**షాపు పైన వచ్చే అద్దె రూ.14,000 తో సహా**
**మరో రూ.5 వేలు చెల్లించాలని కొడుకుకు ఆర్డీఓ ఆదేశం**
**సంతోషంతో ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపిన బాధితురాలు ఉమాదేవి**



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
తల్లేమో చేదు....! ఆస్తేమే తీపి....!
వృద్ధాప్యంలో కన్నతల్లిని చూడని కొడుకు..!!
కరోనాతో భర్త మృతి... కొడుకు నిర్వాకంతో తల్లి అతలాకుతలం
అమ్ముకు దక్కాల్సిన రూ.14 వేల అద్దె కూడా
రెండు నెలలుగా ఇవ్వని వైనం
తల్లి, అక్కలకు తెలియకుండానే మున్సిపాలిటీలో ఇంటి పేరిట ఉన్న పన్ను తన పేరున మార్చుకున్న పరిస్థితి
న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు బాధితురాలి కన్నీటి అర్జీ

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 9)

రెండు రోజుల్లో పీజీఆర్ఎస్ కు వచ్చిన సమస్యను జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీఓ శివరామిరెడ్డి గురువారం ఆ సమస్యను పరిష్కరించారు. వివరాల్లోకి వెళితే ఈ నెల 7వ తేదీ సోమవారం మార్కాపురం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా సమస్యవల్లంపండు ల పరిష్కార వేదిక కార్యక్రమంలో పొదిలి పట్టణానికి చెందిన కొత్తూరు ఉమాదేవి తన కుమారుడు ఇంటికి వస్తున్న అద్దె తనకు ఇవ్వకుండా తనను సక్రమంగా చూసుకోకుండా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులును కలిసి వినతిపత్రం సమర్పించారు. దీంతో జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మార్కాపురం ఆర్డీఓ శివరామిరెడ్డి సీనియర్ సిటిజన్ యాక్ట్ కింది పరిగణించి గురువారం తల్లి, కొడుకులను ఆర్డీఓకు కోర్టుకు పిలిపించారు. ఇరువురి వాదనలు విన్న ఆర్డీఓ శివరామిరెడ్డి కొత్తూరు ఉమాదేవి బ్రతికున్నంత కాలం ఇళ్ళు, షాపు పై వచ్చే అద్దె రూ.14 వేలు ఆమె అకౌంట్‌కు చెల్లించాలని దాంతో పాటు ఆమె అద్దెకు ఉంటున్న ఇంటి అద్దె రూ.4,000, విద్యుత్ బిల్లు రూ.1,000 కలిపి ప్రతి నెల రూ.5,000 కన్న తల్లి కొత్తూరు ఉమాదేవి అకౌంట్ కు జమచేయాలని కుమారుడు సురేష్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన తల్లి ఉమ్మడి ఆస్తిగా ఉన్న దానిని ఇద్దరు ఆడపిల్లలకు 20 సెంట్ల చొప్పున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిందని, దానిని రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరాడు. దీంతో ఆర్డీఓ పొలంకు సంబంధించి పొదిలి మండల తహశీల్దార్‌ను కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కొత్తూరు ఉమాదేవి మాట్లాడుతూ తనకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓలు, ఇతర రెవిన్యూ సిబ్బంది తనకు న్యాయం చేశారని, తనకు ఎటువంటి సమస్య తన కొడుకు నుంచి ఎదురైనా ఉన్నతాధికారులను కలిసి సమస్యను చెప్పుకుంటానని, తన సమస్య పరిష్కరించిన అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు




(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 9)

పొగాకు రైతుల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని, ప్రభుత్వ యంత్రాంగం ఈ సమస్యను నిశతంగా పరిశీలిస్తుందని, ధర విషయంలో పొగాకు రైతులందరికీ కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు భరోసా ఇచ్చారు. గురువారం ఆయన జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో ' పల్లెనిద్ర ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజలతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే ' పల్లెనిద్ర ' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మెరుగైన జీవనోపాధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ' మనమిత్ర ' వాట్సప్ సేవలు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే 'కౌశలం', విపత్తుల సమాచారాన్ని క్షణాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచే 'అవేర్ 2.0' ఆన్‌లైన్ పోర్టల్ గురించి స్వయంగా కలెక్టరే ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని గర్భిణులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. తల్లీబిడ్డ ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడీ, ఏఎన్ఎంల ద్వారా లభిస్తున్న సేవలను వినియోగించుకోవాలని, పోషకాహారం తీసుకుంటూ సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కాగా, వైద్యుల ద్వారా పొందుతున్న సేవలపై గర్భిణులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్‌హెచ్‌జి రుణాలను మెరుగైన జీవనోపాధి కోసం వినియోగించుకుంటున్నామని స్వయం సహాయక సంఘాల మహిళలు చెప్పారు. ప్రభుత్వం తీసుకొచ్చిన 'మన డబ్బులు – మన లెక్కలు' వంటి యాప్‌ల ద్వారా ఆర్థిక లావాదేవీలలో పారదర్శకత పెరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.

*గ్రామ ప్రజలు కలెక్టర్‌కు తెలిపిన ప్రధాన సమస్యలివే....* పొగాకు ధరలు తగ్గిపోకుండా చూడాలి. గ్రామంలోని, పరిసర చెరువుల అనుసంధానం కోసం చర్యలు తీసుకోవాలి. ఫలితంగా సాగు, త్రాగు నీటికి ఇబ్బంది ఉండదు. స్థానికంగా బ్రిడ్జిలు కావాలి. గ్రామకంతానికి సంబంధించిన భూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి. గ్రామంలోని జాయింట్ ఎల్.పి.ఎం. సమస్యలను పరిష్కరించాలి. ఎస్సీ కాలనీలో మురుగనీటి సమస్య ఉన్నది. డ్రైనేజీ లేకపోవడం వలన మురుగునీరు పాఠశాల వద్ద నిల్వ ఉంటున్నది. ఈ స్కూలుకు ప్రహరీ గోడ కూడా లేదు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. శిధిలమైన అంగనవాడి స్థానంలో కొత్త భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. క్రిస్టియన్ పాలెంలో కట్టిన ఓవర్ హెడ్ ట్యాంకు నిరుపయోగంగా ఉన్నది. దీనిని అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలి. దాతలు ఇచ్చిన వాటర్ ప్లాంట్ ను మాజీ సర్పంచ్ అమ్ముకున్నారు. విచారించి చర్యలు తీసుకోవాలి. గ్రామస్తులు ప్రస్తావించిన సమస్యలను కలెక్టర్ ఓపికతో విన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి తక్షణమే (తరువాయి 4లో...)

# వైపాలంలో మాజీ మంత్రి ఫ్లెక్సీలతో వైకాపాలో గందరగోళ పరిస్థితులు




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 9)

దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించగా, పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలు, నివాళి సభలను ఏర్పాటు చేశాయి. ఈ జయంతి కార్యక్రమంలో భాగంగా బుధవారం యర్రగొండపాలెం నియోజకవర్గంలో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఫ్లెక్సీలను ఆయన అభిమానులు బహిరంగంగా ఏర్పాటు చేశారు. ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు దగ్గరగా ఉండే అనుచరులు కూడా ఈ ఫ్లెక్సీ లలో ఉన్నారు. దీంతో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మళ్ళీ ఇక్కడి నుండే రాజకీయాలు చేసే సూచనలు ఉన్నట్లు చెప్పకనే చెబుతున్నార ని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఫ్లెక్సీలతో వైసీపీలో మాజీ మంత్రి వర్సెస్ ఎమ్మెల్యే అభిమానుల అన్నట్లుగా వారి మధ్య చిన్న పాటి చర్చ కూడా 4




# ప్రకాశం జిల్లాలో తొలి రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

**అమర్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక మిసో రోబోటిక్ టెక్నాలజీతో చికిత్స**
**మెట్రో స్థాయి వైద్యం ఇక ఒంగోలులో లభ్యం**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 9)

ప్రకాశం జిల్లా వైద్య రంగంలో అమర్ హాస్పిటల్స్ చారిత్రాత్మక ఘట్టాన్ని నమోదు చేసింది. జిల్లాలో తొలిసారిగా రోబోటిక్ సాంకేతికతతో మోకాలి మార్పిడి (రోబోటిక్ టోటల్ నెఅవవ రీప్లేసెమెంట్) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, అత్యాధునిక వైద్య సేవలను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చింది గురువారం మీడియా సమావేశం లో తెలిపారు. వలేటివారిపాలెం మండలం, బడేవారిపాలెం గ్రామానికి చెందిన 65 ఏళ్ల మాలకొండయ్యకి ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎంఎస్ (ఆర్థో) ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం రోగికి అవసరమైన ఫిజియోథెరపీ సేవలను డాక్టర్ శ్రీకాంత్ గణేష్ అందించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా కోలుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ, అమర్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక మిస్సో రోబోటిక్ సిస్టమ్ ద్వారా శస్త్రచికిత్సకు ముందే రోగి మోకాలి నిర్మాణాన్ని అత్యంత ఖచ్చితత్వంతో విశ్లేషించి, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా శస్త్రచికిత్స ప్రణాళిక రూపొందించామని తెలిపారు. శస్త్రచికిత్స సమయంలో ఇంప్లాంట్‌ను సరైన స్థానంలో అమర్చడం, మోకాలి సమతుల్యతను ఖచ్చితంగా సాధించడంలో రోబోటిక్ వ్యవస్థ కీలక పాత్ర పోషించిందన్నారు. దీనివల్ల తక్కువ నొప్పి, వేగంగా కోలుకోవడం, మెరుగైన నడక, వంటి ప్రయోజనాలు రోగికి లభిస్తాయని వివరించారు. మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ హరిత మాట్లాడుతూ శస్త్ర చికిత్స సమయం లో రోగి స్పందించిన తీరు బాగుందని, మంచిగా సహకరించారని తెలిపారు. 4

# 14 లోగా సర్ పూర్తి చేయాలి కేంద్ర ఎన్నికల సంఘం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 9)

ఈ నెల 14వ తేదీ లోగా సర్ కార్యక్రమం పూర్తయ్యేలా చర్యలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ డి హిమవంశి, ఇతర నియోజకవర్గాల ఈఆర్వోలు పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. మండల స్థాయిలో అదనపు ఏఈఆర్వోలతో ఈ ప్రక్రియను వేగవంతం చేయించాలని ఆదేశించారు.



# పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి








దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆర్థికేతర సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. స్థానికంగా అధిక విస్తీర్ణంలో పొగాకు సాగు చేయటం, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మన పొగాకు రైతులకు సమస్య ఎదురయిందన్నారు. కేంద్ర ప్రభుత్వము, పొగాకుబోర్డు నిర్దేశించిన విస్తీర్ణం మేరకే సాగు చేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం పండించిన పంటను కంపెనీలు పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**' సర్ ' కు సహకరించాలి...**

ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియకు స్థానికులు అందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ నెల 14వ తేదీతో ఈ ప్రక్రియ ముగుస్తున్నందున ఓటర్ల ఆచూకీ తెలుసుకోవడంలో బిఎల్వోలకు స్థానికులు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, జెడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ అనుపమ, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల జిల్లా అధికారి వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. దీనికి ముందుగా మండలంలోని అన్ని గ్రామాల్లో జిల్లా స్థాయి అధికారులు పర్యటించి స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పల్లె నిద్ర కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా ఈ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణమే దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

## సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)**

జిల్లా కలెక్టర్ పి రాజబాబు నగరంలోని గాంధీ నగర్ వద్ద ఉన్న వార్డు సచివాలయాన్ని గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బిఎల్ఓలు చేస్తున్న ఓటర్ల నమోదు ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఈఆర్ఓలు ఎంత మంది ఉన్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు ప్రక్రియలో అలసత్వం వహిస్తున్న బిఎల్ఓ అడిషనల్ బిఎల్ఓ పని తీరుపై అసహనం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోవాలని వేరే వారిని నియమించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మొబైల్ యాప్ ద్వారా ఓటర్ నమోదు ప్రక్రియ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. సవరణ ప్రక్రియను త్వరితగతిన, ఖచ్చితత్వంతో, సమర్ధవంతంగా పూర్తి చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఏ ఒక్కరు కూడా సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో మిగిలిపోకూడదని ఆయన అన్నారు. అందరికీ అవకాశం కల్పించేలా అందరి పేర్లు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కృష్ణయ్య, రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గొట్లగట్టు పట్టాభిరామస్వామి ఆలయంలో చోరీ

### ఘటనాస్థలాన్ని పరిశీలించిన పోలీసులు

**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జులై 9)**





జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు గొట్లగట్టు గ్రామంలోని పట్టాభిరామస్వామి ఆలయంలో జరిగిన చోరీ ఘటనను ఎస్ఐ బి శ్రీకాంత్ పరిశీలించారు. ఆయనతో పాటు స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ఖాదర్ బాషా, ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ అమీర్, పోలీసు సిబ్బంది ఆలయాన్ని సందర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. చోరీ జరిగిన తీరు, ఆలయంలోని ఆనవాళ్లను పరిశీలిస్తూ ఆధారాలు సేకరించారు. స్థానిక ప్రజల సమాచారం ప్రకారం చోరీకి గురైన పంచలోహ విగ్రహాలు, నగలు, విలువైన వస్తువుల విలువ సుమారు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉండవచ్చని తెలుస్తోంది. అయితే చోరీకి గురైన ఆస్తుల ఖచ్చితమైన విలువ పై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది. కేసు నమోదు చేసి నిందితుల కోసం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ప్రకాశం జిల్లాలో తొలి రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం




అమర్ హాస్పిటల్స్ జనరల్ మేనేజర్ వినీల్ కుమార్ మాట్లాడుతూ, "ప్రకాశం జిల్లా ప్రజలకు మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రపంచ స్థాయి రోబోటిక్ ఆర్థోపెడిక్ వైద్య సేవలను అందించడం మా సంస్థకు గర్వకారణం. నాణ్యమైన వైద్య సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం" అని తెలిపారు. ప్రస్తుతం అమర్ హాస్పిటల్స్‌లో ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ విభాగాలు అత్యుత్తమ సేవలను అందిస్తున్నాయని, త్వరలోనే న్యూరో సర్జరీ, కార్డియాలజీ విభాగాలను కూడా ప్రారంభించి జిల్లా ప్రజలకు మరింత సమగ్ర సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, నాణ్యమైన వైద్య సేవలు, 24 గంటల అత్యవసర చికిత్సతో ప్రకాశం జిల్లా ప్రజలకు ట్రామా, ఎమర్జెన్సీ సేవల్లో విశ్వసనీయ చిరునామాగా అమర్ హాస్పిటల్స్‌ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.




## వైపాలంలో మాజీ మంత్రి ఫ్లెక్సీలతో వైకాపాలో గందరగోళ పరిస్థితులు

జరిగిననట్టు సమాచారం. ఈ పరిణామాలతో వైపాలెంలో వైసీపీ రాజకీయం ఏ విధంగా మారుతుందో చూడాలి. ఈ ఫ్లెక్సీలతో వైకాపాలో గందరగోళ పరిస్థితులు ఏర్పడడం ఖాయంగా కనిపిస్తుందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఎస్ఐఆర్ పై బిఎల్ఏ లకు అవగాహన

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 9)**





ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పొదిలి నగర పంచాయతీ పరిధిలోని 19వ వార్డులో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఆయన ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియకు మరో ఐదు రోజులు మాత్రమే గడువు ఉందని గుర్తు చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, అలాగే అవసరమైన సవరణలు పూర్తయ్యేలా ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు. మిగిలిన ఐదు రోజులు టీమ్‌వర్క్‌తో సమన్వయంగా పని చేసి, ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కేవీ రమణారెడ్డి, షంషీర్ అలీ బేగ్, స్థానిక నాయకులు కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు, గొలమారి చెన్నారెడ్డి, యక్కలి శేషగిరిరావు, తాతా సత్యం, మందగిరి రమేష్ యాదవ్, నిహంత్ యాదవ్, పత్తి యోగయ్య, రావులపల్లి వెంకటేష్‌తో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## నగరపాలక సంస్థ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ రాజబాబు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)**

జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి పి రాజబాబు గురువారం నగరపార సంస్థ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు నుండి అర్జీలనుడు స్వీకరించి వాటిని సత్వర పరిష్కారానికితగిన ఆదేశాలు జారీ చేశారు. అన్నదమ్ముల మధ్య భూ వివాదాలు, ఇంటికి పోయే దారిలో రోడ్డుమీద నిర్మించిన షెడ్డును తీసివేయాలని అంతేకాకుండా గతవారం వచ్చిన అర్జీల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చిన అర్జీలను త్వరితగతిని పరిష్కరించాలని ఆయన సంబంధిత సిబ్బందికి సూచించారు. మామిడిపాలెం వద్ద రోడ్డు మీద నిర్మించిన షెడ్ ను సత్వరమే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని డబుల్ రిజిస్ట్రేషన్ విషయంలో ఆయన సూచించారు. డబుల్ రిజిస్ట్రేషన్ విషయమై సంబంధిత అర్జీదారులకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న అభ్యర్థులకు పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ కృష్ణయ్య, మెడికల్ హెల్త్ ఆఫీసర్ నవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం భవన్‌లో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలతో జాయింట్ కౌన్సిల్ సమావేశం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రకాశం భవన్‌లోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ అధ్యక్షతన ప్రకాశం జిల్లాలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో జాయింట్ కౌన్సిల్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సేవా, సంక్షేమ, పరిపాలనా సంబంధిత పలు ముఖ్య సమస్యలపై ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సమగ్రంగా ఉద్యోగుల సమస్యల గురించి జిల్లా అధికారులకు తెలియజేశారు . ముఖ్యంగా ఏపీఎన్‌జీ జీవో అసోసియేషన్, ప్రకాశం జిల్లా శాఖ తరపున జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డి లు జిల్లాలోని ఉద్యోగుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రధాన అంశాలను ప్రస్తావించారు. జిల్లా స్థాయిలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను 13-07-2026 లోపు పూర్తి చేయాలి. సచివాలయ ఉద్యోగులను అత్యవసర పరిస్థితులు మినహా ప్రభుత్వ సెలవు దినాల్లో విధులకు పిలవకూడదు. ఐవీఆర్‌ఎస్ కాల్స్ ఆధారంగా మాత్రమే టార్గెట్లు నిర్ణయించడం వల్ల ఉద్యోగులపై ఒత్తిడి పెరుగుతోందని, ఫీల్డ్ స్థాయి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని చర్యలు చేపట్టాలి. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వార్డు సచివాలయ ఉద్యోగుల సర్వీస్ మ్యాటర్ల పరిష్కారానికి ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలి. మహిళా ఉద్యోగులను సాయంత్రం 6 గంటల తర్వాత విధుల్లో కొనసాగించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలి. ఒంగోలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో క్రెచ్ సదుపాయం ఏర్పాటు చేయాలి. ప్రకాశం భవన్, జీజీహెచ్, పాత రిమ్స్ తదితర కార్యాలయాల్లో శౌచాలయాల నిర్వహణ, పరిశుభ్రత మెరుగుపరచాలి. ఐపీహెచ్‌సీ 2022 నిబంధనల ప్రకారం 24,7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 4వ స్టాఫ్ నర్స్ పోస్టు మంజూరు చేయించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలి. అదే విధంగా బీఎల్‌వో విధులకు సంబంధించి సస్పెన్షన్‌కు గురైన కొంతమంది ఉద్యోగుల సమస్యను కూడా ఉద్యోగ సంఘాలు సమావేశంలో ప్రస్తావించాయి. సంబంధిత ఉద్యోగులపై జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులను విచారణ పూర్తయ్యే వరకు నిలిపివేసి, మానవతా దృక్పథంతో పునరాలోచించి, వారికి విధుల్లో పునఃచేర్పు కల్పించాలని కోరారు. సమావేశంలో సమర్పించిన సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ శ్రద్ధగా విని సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పరిపాలనా అధికారి, కలెక్టరేట్ సిబ్బంది, ఏపీఎన్‌జీజీ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్‌బాబు, కార్యదర్శి ఆర్‌సి హెచ్ కృష్ణారెడ్డి, జిల్లా కోశాధికారి కె శివకుమార్, ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్, కార్యదర్శి షేక్ మగ్దూమ్ షరీఫ్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మహావిష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో వ్యక్తి పై కత్తితో దాడి పరిస్థితి విషమం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)

వడియాల సుబ్బారావు పై తాగిన మైకంలో కత్తితో దాడి చేసి గొంతు వద్ద గాయపరిచిన ఘటన ఒంగోలులో గురువారం జరిగింది. మద్దిపాడు మండలం, నేలటూరు గ్రామానికి చెందిన వడియాల సుబ్బారావు, ఎస్సీ (మాదిగ), ఉపాధి నిమిత్తం ఒంగోలు పట్టణానికి బేల్దారి పనికి వస్తూ ఉంటాడు. అయితే గురువారం సాయంత్రం ఒంగోలు నగరంలో కర్నూలు రోడ్ ఫ్లై ఓవర్‌బ్రిడ్జి సమీపంలోని అంజనా టీ స్టాల్ వద్ద వడియాల సుబ్బారావుకు, చీమకుర్తి మండలం, నిప్పట్లపాడు గ్రామానికి చెందిన పొన్నూరు ప్రసాద్, కులం ఎరుకల, అనే వ్యక్తితో వాగ్వాదం జరిగింది. వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో, పొన్నూరు ప్రసాద్ తాగిన మైకంలో కత్తితో వడియాల సుబ్బారావు గొంతు వద్ద పొడిచాడు. ఈ దాడిలో వడియాల సుబ్బారావుకు గొంతు వద్ద తీవ్ర రక్తగాయం అయింది.

స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా, క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వడియాల సుబ్బారావు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారము. ముద్దాయి పరారీలో ఉన్నట్టు తెలిసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు తాలూకా పోలీసులు.

## పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్)దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రేయోభిలాషులు, అభిమానులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)

మద్దిపాడు మండల టిడిపి యువ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్), శిరీష దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఒంగోలులోని ఆయన నివాసంలో పలువురు నాయకులు, పీఎస్ఆర్ అభిమానులు కలిసి కేక్ కటింగ్ నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పియస్ఆర్ మాట్లాడుతూ వివాహ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, మీడియా మిత్రులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.









## విద్యార్థుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

### ఎస్ఐ సూరెడ్డి రాజేష్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 9)

కళాశాలలు, పాఠశాలల బస్సులో ప్రయాణించే విద్యార్థుల పట్ల యాజమాన్యం జాగ్రత్తగా ఉండాలని పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్ తెలిపారు. గురువారం పొదిలి పట్టణంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కళాశాల, పాఠశాల బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, డ్రైవర్ల పైన ఏమైనా క్రిమినల్ కేసులు ఉన్నాయా లేదా అనేది పరిశీలించారు.






## 11న శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో ఐసీఐసీఐ బ్యాంక్ క్యాంపస్ డ్రైవ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)



స్థానిక ఒంగోలులోని శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాల క్యాంపస్ నందు ఈ నెల 11వ తేదీ (శనివారం) ఐసీఐసీఐ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో భారీ క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవ్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు సేల్స్, రిలేషన్ షిప్ మేనేజర్ (సేల్స్ అండ్ రిలేషన్ షిప్ మేనేజర్) పోస్టులకు గాను ఏడాదికి రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు భారీ ప్యాకేజీ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు శనివారం ఉదయం తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్, ఆధార్ కార్డ్ జిరాక్స్ ప్రతులతో కళాశాల క్యాంపస్ నందు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకై కళాశాల కార్యాలయంలో సంప్రదించవచ్చని మేనేజ్‌మెంట్ వర్గాలు తెలిపాయి. ఇతర వివరాల కోసం 9848246222, 9866119867, 9494941243 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## హనుమ వాహనంపై విహరించిన శ్రీవారు నేడు వైభవంగా శ్రీవారి కల్యాణ మహోత్సవం








(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జులై 9)

బద్వేల్ పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో కొనసాగుతున్న శ్రీవారి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో హనుమ వాహనంపై శ్రీవారు విహరించారని ఆలయ ధర్మకర్త వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ గొడిసిపాటి అంకయ్య పలువురు కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో బ్రహ్మోత్సవాల నిర్వాహకులు సుదర్శన సోమశేఖర్ స్వామి బృందం వీరేష్ చార్యులు, పవన్ స్వామి, బాలాజీ స్వామి, హేమంత్ హేమంత్ స్వామి, వెంకటేశ్వర్లు స్వాముల నేతృత్వంలో లక్ష్మీ నారాయణ హోమం, వేదస్వస్తి, చతుస్థానార్చన, తదితర విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ వారిని హనుమ వాహనంపై కొలువుతీర్చి గజమాలలతో అలంకరించి మంగళవాయిద్యాలతో బద్వేల్ పట్టణ పురవీధుల్లో విహరింపజేశారు. భక్తులు గోవింద నామస్మరణతో స్వామివారికి టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ మరియు నిర్వహణ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలే పెంచల్‌రెడ్డి, నిమ్మకాయల శివారెడ్డి, మాడపూర్ వెంకటరమణ, సత్తారు జగదీష్, వల్లంకొండు రాఘవేంద్ర అనిత్, సిరిగిరి వెంకటేశ్వర్లు, లేబాకు సుబ్బరాయుడు, బండారు సురేష్ బాబు, పత్తి హరీష్, దాసా సతీష్, తాతనబోయిన వెంకటసుబ్బయ్య, ప్రైవేట్ సర్వే పెంచలయ్య, హరి, కంచర్ల గంగిరెడ్డి, పలువురు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన యువనేత కందుల విఘ్నేష్‌రెడ్డి








(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 9)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు, యువనేత కందుల విఘ్నేష్‌రెడ్డి మార్కాపురం పట్టణంలోని 13 మందికి స్వయంగా వారి గృహాలకు వెళ్లి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న వారిలో మార్కాపురం పట్టణంలో శాతరాజుపల్లి తిరుపతయ్యకి రూ.5,00,000, పోతిరెడ్డి పోలమ్మకి రూ.31,192, గంటెన కొండమ్మకి రూ.20,000 , గోపిదేశి మోహన కృష్ణవంశీకి రూ.96,662, తమిదల వెంకట రామిరెడ్డికి రూ.31,998, కందుకూరి లక్ష్మమ్మకి రూ.17,114, షేక్ షౌకత్ అలీకి రూ.37,114, కందుల చెన్నారెడ్డికి రూ.43,184, షేక్ బి బి జాన్‌కి రూ.20,524, షేక్ చాంద్ భాషకి రూ.18,732, షేక్ ఇబ్రహీంకి రూ.30,000, షేక్ మహమ్మద్ ఖాసీంకి రూ.35,000, పల్లెర్ల పాపిరెడ్డికి రూ.2,50,939లు వెరసి రూ.11,32,459లు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మార్కాపురం, తర్లుపాడు మండలాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 9)

మార్కాపురం,తర్లుపాడు మండలాల్లో సుడిగాలి మార్కాపురం జిల్లా కలెక్టర్ పర్యటించారు. ముందుగా మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామంలో జరుగుతున్న వీబీజీ రామ్ జీ పథకం పనులను పరిశీలించారు. తర్లుపాడు మండలంలోని పోతలపాడు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ చిన్నపిల్లలకు, గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా వంటి విషయాల పై వారిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వారి ఆరోగ్య జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రాలను సక్రమంగా నిర్వహించేందుకు అన్నీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇన్చార్జి పీడి పద్మావతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అక్కడ నుంచి మార్కాపురం మండలం గజ్జలకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి అక్కడ రోగులకు అందుతున్న సేవలు, ఆస్పత్రిలో వసతుల పై డాక్టర్ల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొన్ని సౌకర్యాలు, సిబ్బంది కొరత పై వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాయవరంలోని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో సరదాగా ముట్టడించారు. ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థినిలతో ప్రత్యేకంగా మాట్లాడి వారిలో ధైర్యాన్ని నింపారు. విద్యార్థులందరూ చదువు పైనే దృష్టి పెట్టాలని మరే ఇతర వ్యాపకాల జోలికి వెళ్ళవద్దన్నారు. ఉన్నత చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ స్వయానా బ్లాక్ బోర్డ్ పై చదువులోని మెలకువలను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా సౌర కుటుంబ పాఠాన్ని ప్రత్యేకంగా తెలియజేసి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా అక్కడ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ సామా సుబ్బారావు, ఎంఈవో రాందాస్ నాయక్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను ముందుగా గుర్తించేందుకు మొబైల్ బస్సు

## అభినందించిన ఎమ్మెల్యే దామచర్ల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)

క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను ముందుగా గుర్తించేందుకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల సంబంధించి మొబైల్ బస్సును ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీ యమని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. నగరంలోని కిమ్స్ హాస్పిటల్ కిమ్స్ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రకాశం నెల్లూరు జిల్లాలకు మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన మొబైల్ బస్సును ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రభుత్వం క్యాన్సర్ పరీక్షలు కోసం పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుందని ప్రధానంగా క్యాన్సర్ వ్యాధి రాకముందే పరీక్షలు ద్వారా నిర్ధారించుకోవచ్చని మీ ప్రాంతానికి వచ్చినప్పుడు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. హైదరాబాద్ విజయవాడ తిరుపతి వెళ్లి కంటే ఒంగోలులోనే క్యాన్సర్ ఆసుపత్రి కిమ్స్ ఆధ్వర్యంలో నడుపుతున్నారని అన్నారు. క్యాన్సర్ వ్యాధి గుర్తింపు జరిగితే ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్య సేవలు అందించబడతాయని ఈ అవకాశాన్ని ప్రకాశం జిల్లా వాసులు ఉపయోగించుకోవాలని తెలిపారు. క్యాన్సర్ ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటే మనం ఆరోగ్యంగా ఉన్నాం అనేది ఒక నిర్ధారణకు వచ్చే అవకాశం ఉంటుందని అందుకోసం ఇలాంటి పరీక్షలు చేయించుకుంటే మంచిదని మీ ప్రాంతానికి వచ్చిన బస్సు ఉచితంగానే పరీక్షలు చేస్తుందని అందువలన ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సీఈవో అంకిరెడ్డి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ హరి నారాయణరెడ్డి, డాక్టర్ హేమంత్, సిబ్బంది పాల్గొన్నారు.









# ఎస్ఐని కలిసిన మండల టిడిపి నాయకులు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 9)

ఇటీవల తర్లుపాడు మండల ఎస్ఐ గా విధుల్లో చేరిన సిహెచ్ శివ బసవరాజును మండలంలోని సీనియర్, జూనియర్ నాయకులు గౌరవపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు సంయుక్తంగా కలిసి ఎస్ఐ బసవరాజుకు పూలమాలలు వేసి శాలువాలతో చిరు సత్కారం చేశారు. ఎస్ఐ సిహెచ్ శివ బసవరాజును కలిసిన వారిలో మండల టిడిపి సీనియర్ నాయకుడు మండల మాజీ కన్వీనర్, ప్రస్తుత ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, రాష్ట్ర కమ్మ సామాజిక సంఘ సంక్షేమ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చనూతల గోపీనాథ్ చౌదరి, మండల మాజీ ఎంపీపీ పులివేముల ఏసుదాసు, మండల టిడిపీ మాజీ కన్వీనర్, వేశపోగుల జాన్, మండల టిడిపి యూత్ నాయకుడు మేకల వెంకట నారాయణ, కాలంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, కోలగట్ల కాశీశ్వరరెడ్డి, ఉడుముల రామిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు గవతకట్ల సుబ్బయ్య, ఈర్ల పెద్దకాశయ్య, ఎస్‌కె చిన్న ఖాసీంవలి, ఎస్ కే భాష, వవెన్నా వెంకటరెడ్డి, ఆరికట్ల వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ కుందురు సత్యంరెడ్డి, కుందురు చిన్నకాశిరెడ్డి, ఆర్ నాగతిరుపతయ్య, నందం లక్ష్మయ్య, కోలగట్ల నారాయణరెడ్డి, సానికొమ్ము కోటిరెడ్డి,ఈదర రమణారెడ్డి, గోశపాతల దాసు, భూదాల దానం, చింతలపూడి నాగరాజు, పల్లెబోయిన కేశవులు, పిన్నిక ఆవుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈవో



(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 9)

కంభం స్థానిక బోర్డు స్కూల్ మరియు ట్రిబుల్ ఎస్ పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ సత్తార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల తరగతి గదులు, విద్యార్థుల హాజరు, బోధన విధానం, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠ్యాంశాల పై ప్రశ్నలు అడిగి విద్యార్థుల సంసిద్ధత, పఠన, రచన, గణిత నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థులు ఉత్సాహంగా సమాధానాలు చెప్పడం పై ఆయన అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందిస్తూ ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని మెరుగుపరిచేలా ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి ఆహార నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వంటశాల పరిశుభ్రంగా ఉండటంతో పాటు విద్యార్థులకు వేడి వేడి, పోషకాహారం అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యార్థుల భద్రతా ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు ఫలితాలివ్వాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని ఎంఈవో అబ్దుల్ సత్తార్ పేర్కొన్నారు.





# కూచిపూడిలో ఉన్నత శిక్షణ


**ప్రాథమిక స్థాయి నుండి**
**నాట్య ప్రారంభ శ్లోకాలతో తీర్చిదిద్దుతున్న వైనం**
**నాట్య గురువుకే లక్ష్మీ ఆధ్వర్యంలో**
**శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయం**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 9)**

మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా కూచిపూడి నాట్యంలో చిన్నారులను తీర్చిదిద్దుతూ ప్రారంభం నుండి చిన్నారులకు కూచిపూడి నాట్య శ్లోకాలతో ప్రత్యేక శిక్షణ ఇస్తూ శ్రీ విజ్ఞేశ్వర కూచిపూడి నాట్యం ఆదర్శంగా నిలిచింది. నాట్య గురువు కే లక్ష్మి శిక్షణలో ఒంగోలు, కనిగిరి ప్రాంతాలలో శ్రీ విజ్ఞేశ్వర కూచిపూడి నాట్యాల ద్వారా చిన్నారులు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అతి తక్కువ కాలంలోనే రెండు ఉభయ రాష్ట్రాల్లో చిన్నారులు ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు. అంతేకాకుండా రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో శ్రీ విజ్ఞేశ్వర కూచిపూడి నాట్యాలయం చిన్నారి రిషికారెడ్డి చక్కటి ప్రతిభను కనబరిచి అందరి ప్రశంసలు పొందింది జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో ప్రదర్శించిన నాట్యం అందరినీ ఆకట్టుకుంది. అంతేకాకుండా మన రాష్ట్రంలోని శ్రీశైలం ప్రాంగణంలో అలాగే తెలంగాణలోని యాదిగిరి గుట్ట దేవస్థానం ప్రాంగణంలో తక్కువ సమయంలో విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నాట్యం అందరిని అదరించి పలువురు ప్రశంసలు పొందుతున్నారు. నాట్య గురువు కే లక్ష్మీ శిక్షణలో చిన్నారులకు ప్రారంభం నుండి కూచిపూడి నాట్యాన్ని గుర్తుకు తెచ్చే శ్లోకాలు పటించటం వాటి అభ్యసన చెప్పటం లాంటి కార్యక్రమాలు ప్రారంభం నుండి శిక్షణ ఇస్తున్నారు అంతేకాకుండా కూచిపూడి నాట్య డిప్లమాకు సంబంధించిన పిపి1 పరీక్షకు కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది ఈ ఏడాది 30 మంది చిన్నారులు పిపి1 పరీక్షకు సిద్ధమవుతున్నారు. కూచిపూడి నాట్యం అంటే కేవలం మేకప్ వేసుకునే స్టేజి మీద పెర్ఫార్మన్స్ చేయడమే కాదు దానికి సంబంధించిన నిత్యాభినయం అభినయం అలాగే కూచిపూడి లో ఉండేటువంటి శ్లోకాలు వాటి భావాలు వాటి వ్యక్తీకరణ కూడా చాలా అవసరం. వాటికి నాట్య గురువుకే లక్ష్మి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. చిన్నారులు చేసే ప్రదర్శన వాటి చేతులు వాటి అర్థాలు వారు చేస్తున్నటువంటి భంగిమలు అవి వేటికి సంబంధించినవి అనేవి కూడా చిన్నారులచేతే చెప్పించడం జరుగుతుంది. ఎందరో కళాకారులు మేధావులు శ్రీ విజ్ఞేశ్వర కూచిపూడి నాట్యాలయం. చిన్నారుల ప్రశంసిస్తున్నారు. ప్రారంభించిన తక్కువ సమయంలోనే చిన్నారులు చేస్తున్న ఆహా భావాలు వాటి యొక్క శ్లోక పట్టణాలు కూచిపూడి నాట్య ప్రతిభను తెలియజేసే జతులు సంయుక్తాస్తాలు, అసంయుక్త హస్తాలు అలాగే వాటి యొక్క అర్థాలు చిన్నారులు ప్రతిరోజు శిక్షణ పొందుతున్నారు. కూచిపూడి నేర్చుకోవాలనుకునే వారు 7780698718 నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ప్రస్తుత మన ఆధునిక సాంప్రదాయ వ్యవస్థలో కూచిపూడి నాట్యమునకు ఎంతో గుర్తింపు ఉన్నది ఈ కోర్సుని ప్రతి సంవత్సరం రెగ్యులర్ గా నేర్చుకున్న వారు భవిష్యత్తులో డిప్లమా పూర్తి చేసి తమ కాళ్లపై తాము నిలబడే అవకాశం ఉంది అంతేకాకుండా మన మన ఉభయ రాష్ట్రాల్లో కూచిపూడి కి ఎంతో ప్రాధాన్యత ఉంది వెంపటి చిన సత్యం లాంటివారు ఎందరో మహానుభావులు కూచిపూడి నాట్యాన్ని ఒక అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారు అటువంటి కూచిపూడి నాట్యాన్ని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం విద్యార్థులు నేర్చుకుంటే వారి భవిష్యత్తు ఎంతో బాగుంటుంది. చిన్నారులు ప్రదర్శిస్తున్న ఆవ భావాలు పద్యాలు అంతేకాకుండా కూచిపూడి నాట్యంలో ఉండేటువంటి అర్థాలు పరమార్థాలు అనేవి చాలా అవసరం. భవిష్యత్తులో సర్టిఫికెట్ కోర్సు మరియు డిప్లమాకు వస్తువు చేయాలంటే సిద్ధాంత పరీక్షలో ఇవి క్రమం తప్పకుండా రాయవలసి ఉంటుంది. చిన్నప్పటినుండే చిన్నారులకు వాటి గురించి శిక్షణ ఇస్తే రాబోయే రోజుల్లో చిన్నారులు ఒక మంచి నాట్య గురువుగా కూడా తయారయ్యే అవకాశం ఉంది. నాట్య గురువు కే లక్ష్మీ శిక్షణలో చిన్నారులు పొందుతున్న శిక్షణ అద్భుతమని చెప్పవచ్చు. కేవలం స్టేజి మీద పెర్ఫార్మన్స్ అనేది ప్రామాణికంగా కాకుండా కూచిపూడి నాట్యానికి సంబంధించిన అడుగులు, వేళ్ళు వాటి ముద్రలు గురించి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. కల అనేది కేవలం స్టేజి మీద చేసే పెర్ఫార్మన్స్ కాదు కల్లో అంతర్లేనంగా ఉండే భావాలను వాటి వ్యక్తీకరణను కూడా నేర్చుకుంటే భవిష్యత్తులో వారి ఉన్నతమైన స్థాయికి ఎదుగుతారని లక్ష్యంతో శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయంలో కే లక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ పొందుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ఆబాల గోపాలాన్ని అలరించిన పద్మాల అంకమ్మ అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జులై 9)**

మండలంలోని మున్నంవారిపాలెం నందు వేంచేసిన శ్రీ పద్మాల అంకమ్మ తల్లి అమ్మవారి ప్రతిష్టా కార్యక్రమంలో భాగంగా గురువారం అగమ శాస్త్ర పండితుల అధ్వర్యంలో శ్రీ పద్మాల అంకమ్మ తల్లి సేవా కమిటీ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు ఆబాల గోపాలాన్ని అలరించాయి. తెల్లవారుజాము నుండి వేలాది మహిళలు,భక్తులు పాల్గొన్నగా అలయ ప్రాంగణం ఆధ్యాత్మికలోకంలోకి వెళ్ళింది. ఉదయం 6-41 నిమిషాలకు అమ్మవారిని ప్రతిష్టించి 9 గంటలకు పూర్ణహుతి మరియు ప్రాణప్రతిష్ట నిర్వహించారు. మధ్యాహ్నం వేలది మందికి అన్నధానం నిర్వహించారు. సాయంత్రం పలు సంస్కృతిక కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మాల అంకమ్మ తల్లి సేవా కమిటీ సభ్యులు, మహిళలు, యవకులు పాల్గొన్నారు.

# బంగారు వ్యాపారి మహమ్మద్ ఖాసిం మృతి



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జులై 9)**

బద్వేల్ పట్టణంలోని మసీద్ కాంప్లెక్స్‌లో ఉండే బంగారు వ్యాపారి మహమ్మద్ ఖాసిం గురువారం కన్నుమూశారు. బద్వేల్ పట్టణంలోని సాదక్ హాస్పిటల్ డాక్టర్ ఎస్ హుస్సేన్ తండ్రి బద్వేల్ బులియన్ మర్చంట్ మాజీ ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్ ఖాసిం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉంటూ గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. మహమ్మద్ ఖాసిం బంగారు వ్యాపారస్తులుగా అనేక సంవత్సరాలుగా ఉంటూ బద్వేల్ నియోజకవర్గం పరిచయస్తుడు కాబట్టి ఆయన మృతి విషయం తెలుసుకున్న డాక్టర్ గోపాలకృష్ణయ్య, డాక్టర్ పద్మావతి, డాక్టర్ కాంత్ కుమార్, డాక్టర్ కోటా సుమన్, డాక్టర్ సరస్వతి, డాక్టర్ దివ్య, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ హరికృష్ణ, అపోలో హాస్పిటల్ డాక్టర్ వివేకానందరెడ్డి, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ రామ్ ప్రసాద్, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గురు మోహన్, మాజీ స్టేట్ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ అల్లా బకాష్, బంగారంగడి రఫీ, ఆఫ్రిడ్ జ్యువెలర్స్ మహబూబ్ బాషా, కాజా మొహిద్దిన్, రాంత భాష, గౌస్, ఆనంద్‌తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు సుందరరామ్‌రెడ్డి, బంగారు సీనయ్య, జిల్లా కార్యదర్శి రమేష్ బాబుతో పాటు పలువురు మైనార్టీ నాయకులు మృతి చెందిన మహమ్మద్ ఖాసిం భౌతికాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. మంచితనానికి మారుపేరుగా ఉంటూ బద్వేల్ ప్రాంతంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న మహమ్మద్ ఖాసిం అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించారు. శుక్రవారం మధ్యాహ్నం మహమ్మద్ ఖాసిం అంత్యక్రియల కార్యక్రమం వారి స్వగృహం నుంచి నిర్వహించనున్నట్లు వారి కుటుంబ సభ్యులు డాక్టర్ హుస్సేన్ తెలియజేశారు.

# విద్యార్థుల సురక్షిత ప్రయాణమే లక్ష్యం


## కంభంలో స్కూల్, కాలేజీ బస్సుల పై పోలీసుల సంయుక్త తనిఖీలు

**(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 9)**

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు విద్యార్థుల సురక్షిత రవాణా కోసం కంభం పట్టణంలో పాఠశాల, కళాశాల బస్సులపై పోలీసులు గురువారం విస్తృత స్థాయిలో సంయుక్త తనిఖీలు నిర్వహించారు. కంభం సీఐ పర్యవేక్షణలో ఎస్ఐ శివకృష్ణారెడ్డి ,మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) కె.ఎల్.రావు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు.



ఈ సందర్భంగా విద్యార్థుల రవాణాకు వినియోగిస్తున్న బస్సుల రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, బీమా, డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాలకు సంబంధించిన ఇతర రికార్డులతో పాటు బస్సుల సాంకేతిక పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను కూడా అధికారులు తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల, కళాశాల యాజమాన్యాలు, బస్సు డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, బస్సులను ఎల్లప్పుడూ రోడ్డు యోగ్యమైన స్థితిలో ఉంచాలని, అతివేగంగా నడపరాదని, వాహన సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించకూడదని, ట్రాఫిక్ నిబంధనలు మరియు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థుల సురక్షిత రవాణా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ శివకృష్ణారెడ్డి హెచ్చరించారు. ఇటువంటి తవనిఖీలు జిల్లావ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.





# దేవాలయాల్లో వరుస చోరీలు, రాత్రిపూట ఇళ్లలో, షాపుల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్టు

## రూ.3.50 లక్షల విలువైన నగదు, బంగారు ఆభరణాలు, ఇత్తడి గంటలు, ద్విచక్ర వాహనం స్వాధీనం



**(షణ్ముఖ వెలుగు, దర్శి, జులై 9)**

దర్శి సర్కిల్ పరిధిలో ఇటీవల జరిగిన దేవాలయ చోరీలు, రాత్రిపూట ఇళ్లలో, వ్యాపార సంస్థలో జరిగిన దొంగతనాల కేసులను ఛేదించినట్లు దర్శి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై రామారావు తెలిపారు. గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు, దర్శి డీఎస్పీ బాలమురళీకృష్ణ పర్యవేక్షణలో దర్శి సీఐ వై రామారావు ఆధ్వర్యంలో తాళ్లూరు ఎస్ఐ మల్లికార్జునరావు, దొనకొండ ఎస్ఐ రామకృష్ణ , సిబ్బంది కలిసి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, సుమారు రూ.3.50 లక్షల విలువైన నగదు, బంగారు ఆభరణాలు, ఇత్తడి గంటలు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ నెల 5వ తేదీ రాత్రి తాళ్లూరు మండలం నాగంబొట్లవారిపాలెం గ్రామ శివారులోని కాటమరాజు దేవాలయంలో ఇత్తడి గంటలు చోరీకి గురైన ఘటన పై తాళ్లూరు ఎస్ఐ మల్లికార్జునరావు కేసు నమోదు చేసి, పాత నేరస్తుల కదలికలను విశ్లేషించి పొదిలికి చెందిన పొదిలి నరసింహారావు ఓబులశెట్టి వారి వీధిలో నివసించే అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా కాటంరాజు గుడిలో ఇత్తడి గంటలను దొంగతనం చేసినట్లు తేలిందన్నారు. అంతే గాక దొనకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగినపూడి గ్రామ శివాలయంలో హుండీ పగులగొట్టి రూ.1,000 నగదు, అలాగే నల్లబోతువారిపాలెం గ్రామంలోని పోలేరమ్మ దేవాలయంలో హుండీ పగులగొట్టి రూ.10,000 ను కూడా నగదు అపహరించినట్లు తెలిపాడు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.60,000 విలువైన 40 ఇత్తడి గంటలు (సుమారు 50 కిలోల బరువు) స్వాధీనం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా పొదిలి పట్టణంలో జరిగిన ద్విచక్ర వాహన చోరీ కేసులో కూడా ఇదే నిందితుడి ప్రమేయం ఉన్నట్లు తేలడంతో రూ.90,000 విలువైన ద్విచక్ర వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకోవడమైనది వెల్లడించారు. పొదిలి నరసింహారావు పై గతంలో వివిధ పోలీస్ స్టేషన్లలో సుమారు 40 చోరీ కేసులు నమోదై ఉన్నట్లు విచారణలో తేలిందన్నారు. మరో కేసులో దొనకొండ ఎస్ఐ రామకృష్ణ వారి సిబ్బంది 19 ఏళ్ళ మేకల ధనరాజ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, ఈ నెల 3వ తేదీన దొనకొండలోని ఒక కొరియర్ కార్యాలయంలో రూ.50,000 నగదు, ఒక మొబైల్ ఫోన్ దొంగిలించినట్లు, అలాగే పడమటి వెంకటాపురం గ్రామంలో పగటి సమయంలో ఒక ఇంటిలో చొరబడి నల్లపూసల దండ 8 గ్రాములు, చెవి దిద్దులు 4 గ్రాములు రూ.50,000 నగదు దొంగిలించినట్లు తేలిందని తెలిపారు. ఈ రెండు కేసుల్లో నిందితుల వద్ద నుంచి రూ.45,000 నగదు, ఒక మొబైల్ ఫోన్, నల్లపూసల దండ 8 గ్రాములు, చెవి దిద్దులు 4 గ్రాములు కలిపి సుమారు రూ.2 లక్షల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన ఇద్దరు నిందితులను దర్శి న్యాయస్థానం ముందు హాజరు పరచడం జరుగుతుందన్నారు. ఈ కేసులను ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన దర్శి సిఐ వై రామారావు, తాళ్లూరు ఎస్ఐ మల్లికార్జునరావు, దొనకొండ ఎస్ఐ రామకృష్ణ, పోలీసు సిబ్బంది నాయక్, శ్రీను, గిరి, మహేష్, మాలకొండయ్యలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## భూ సమస్యల పరిష్కార వేదిక




**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 9)**

భూ పరిపాలన కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజల భూ సంబంధిత సమస్యల సత్వర పరిష్కారం కోసం హనుమంతునిపాడు గ్రామంలో ఈ నెల 10వ తేదీ శుక్రవారం నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం విజయసునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరుకానుండగా, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, కనిగిరి నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు పాల్గొననున్నారు. భూ రికార్డుల సవరణలు, మ్యూటేషన్లు, జీరో ఖాతాలు, ఇతరుల ఖాతాలు, సర్వే సంబంధిత సమస్యలు, హద్దు వివాదాలు, దారి వివాదాలు, ఇతర రెవెన్యూ సమస్యల పై ప్రజల నుండి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు.

# నున్నా సత్యనారాయణ 15వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### – రిక్షా కార్మికులకు దుస్తులు పంపిణీ – వృద్ధులకు అన్నదానం

**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జులై 9)**

నున్నా సత్యనారాయణ 15 వ వర్ధంతి సందర్భంగా కుమారుడు సత్యం హైస్కూల్ కరస్పాండెంట్ నున్నా హరనాథ్ బాబు దంపతులు సత్యం హైస్కూల్ వద్ద గురువారం నున్నా హరనాథ్‌బాబు దంపతులు, గ్రామ పెద్దలు, స్కూల్ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 25 మంది రిక్షా కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. తదుపరి స్థానిక వాల్మికి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతు నున్నా సత్యనారాయణ తన స్వంత గ్రామానికి ఎన్నో సేవలు చేసారన్నారు. సోపిరాల గ్రామాభివృద్ధికే కాకుండా చిన్నగంజాం ఎత్తిపోతల పథకం తీసుకొచ్చేందుకు ముఖ్య పాత్ర వహించారన్నారు. తాను ఉన్నంత కాలం ఎత్తిపోతల పథకానికి అధ్యక్షుడుగా ఉండి చుట్టుపక్కల గ్రామాల్లో వరి సాగు చేసుకునే రైతులకు నీటి ఎద్దడి రాకుండా చేసిన ఘనత కూడా నున్నా సత్యనారాయణకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.






## ఎంఈఓను సత్కరించిన రసూల్ మహమ్మద్



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 9)**

గురువారం పొదిలి ఎంఈఓ 1 గా బాధ్యతలు స్వీకరించిన బి వి రెడ్డిని ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకం కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షు తెలిపారు.

# కరేడు గ్రామ పంచాయతీలో రైతు శిక్షణ కార్యక్రమం




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 9)**

మండలంలోని కరేడు గ్రామ పంచాయతీలోని ఆకుతోట సంఘం నందు గురువారం ప్రకాశం జిల్లా వారి ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయాధికారి డి విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ పంట పొలాలలో రసాయన ఎరువుల వినియోగం తగ్గించుకొని పచ్చి రొట్ట ఎరువులైన జనుము, జీలుగ, పిల్లిపెసర సబ్సిడీలో వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీ లో వినియోగించుకోవాలని తెలియజేసారు. అలాగే డీపీడీ ఆత్మ మాలకొండయ్య మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని, పీఎండీఎస్ కిట్స్ వాడాలని, భూసారం పెంపొందించుకోవాలని తెలిపారు. కేవీకే కందుకూరు శాస్త్రవేత్త వెంకటేష్ వేరుశనగ పంటను పరిశీలించి పురుగులు, తెగుళ్లకు సంబంధించి సలహాలు, సూచనలు అందజేశారు. ఊడలు దిగే సమయంలో వేరుశనగ పంటకు జిప్సమ్ ఎకరాకు 200 కేజీలు వాడాలని, అలాగే ఎలినినో వచ్చే అవకాశం ఉన్నందువల్ల తక్కువ నీటిని వినియోగించుకునే విధంగా పంటలపై ప్రణాళిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బీటీఎం షర్ఫుద్దీన్, వీఏఏ కిషోర్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది రమేష్, అరుణమ్మ, గ్రామ నాయకులు పోలుబోయిన జయరాం, శ్రీను, కత్తి ప్రసాద్, కత్తి వెంజటేశ్వర్లు, అక్కులయ్య, తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com